# గాలి అద్దం



ఎం ఎస్ నాయుడు

# గాలి అద్దం

ఎం. ఎస్. నాయుడు

# గాలి అద్దం

## ఎం. ఎస్. నాయుడు

© Author

ISBN No. : 978-81-924128-7-0

ప్రచురణ : ఏప్రిల్, 2016

అక్షరీకరణ : రవి & బి. అజయ్ ప్రసాద్

కవర్ డిజైన్స్ : రమణజీవి & శంకర్ పామర్తి

బుక్ డిజైన్ : బ్రహ్మం భావన గ్రాఫిక్స్, హైదరాబాద్

ముద్రణ : ఓంసాయి గ్రాఫిక్స్, హైదరాబాద్

ప్రచురణ : వాసిరెడ్డి పబ్లికేషన్స్, హైదరాబాద్

ప్రతులకు : వాసిరెడ్డి పబ్లికేషన్స్, బి-2, టెలికమ్ క్వార్టర్స్,
కొత్తపేట, హైదరాబాద్ - 60
90005 28717
vasireddy.venugopal@gmail.com

For e Book : www.kinige.com

వెల : ₹ 120/-

నాన్నకి

ప్రచురించిన సకల కాలికపత్రికలకు కృతజ్ఞత

# అద్దం ~ కిటికీ

మనమిద్దరం

తొంగిచూసేవాళ్ళమే

దేనిని చూశామో

గుర్తుంచుకోము

దేనిని చూడాలో

ఎప్పటికీ తెలియదు

మనమిద్దరం

ఎదురుచూసేది దేనికోసం

# శ్వాస

నీడల నిదుర వెదురు గాలిలో
ఉన్నపళంగా తోవ దొరక్క

తెలియని బోసి పెదాలు
నమ్మని అద్దాలు

నిష్కపట కృతాంతుడా
నీ గది బైట నిలబడింది నువ్వేనా

ఊరడించే అపరాధాలే ఆధారం
లోహవాయువు ఆరాధనలో

లోభీ
కళ్ళపై కలల కనికట్టు అట్టిపెట్టు

ఒంటె పాదాల నేత్రాలతో
నాలోకి రా

# ఉన్నట్టా లేనట్టా

నీతో మాట్లాడాలని

మనసులో పడిన చినుకుల్తో
వర్షంలో వస్తాను

నీ ఇంట్లో
నువ్వు ఉన్నట్టా లేనట్టా

ఎవరితో ఊసులాడాలో
తెలియటంలేదు

తడిచిన నేల
కళ్ళల్లో వరదగూడు

ఈ ఎండాకాలంలో
కప్పనై తిరుగుతున్నాను

ప్రతి అలికిడిలో
నిన్ను వెతుక్కుంటూ

# దాటాలి

ఏది చూస్తామో
అది
అదే రాయలేని వాళ్ళం

ఏ స్వరమూలేని పదాలతో
అక్షరాలు శబ్దిస్తే సరిపోతుందా

ప్రతి అక్షరం లోపల
శూన్యజ్వాల

తిరగేసినా
తిరగరాసినా
అక్షరంతో ఏదీ చూడలేము

దాచుకునే కంటికి
పదాలు ఉండవు

వాక్యాల మధ్య నడవటానికి
కొన్ని మాటల దారులు సరిపోవు

నిద్రలోకి దారి చేసి
నిద్రకీ దారి చూపి
ఎవరు నిద్రిస్తారు

దాటాలి
పదాలలోంచి

# నదిగది

ఈ వాక్యానికి గదులు లేవు
మనుషుల మృత్యువూ లేదు

నదిగాలి
నది పేగు గాలి లేదు

ఖాళీ సమయమిది
ఆత్మహత్య ముందున్న పదమై

నది నాలుక ప్రవహించిన అద్దంలో
వస్తువులు దేహాలు సంఘటనలు ఈదుతున్నాయి
నిర్జితుడి సంకేతాలవుతున్నాయి

నువ్వెక్కడో ఉండవ్
శూన్యాస్పద అశ్రువుల్లేని అక్షరాల్లో తేలుతుంటావ్

ఒక ముగింపులోకి లోనయ్యే ప్రారంభం
ఎదురవుతుంది మళ్ళీ

నిశ్వాస శరీరాన్ని ఖండించే దుఃఖం వెనక
తీరిక లేని ప్రయాణం

ఒడ్డుకి చేరని నక్షత్రమొకటి
ఈ రాత్రిలో ఎక్కడో చనిపోతుంది

వాక్యాన్నే నిషేధించాను
ఈ అనిశ్చిత అక్షరాల్లో

# లోలోపల

ఒక సూది మనిద్దరిని
దేహభాష బంధాలతో కలిపి కుడుతోంది

బిలిబిలి నొప్పి అదృశ్యమైంది
పదాల నిశ్చేతనమే లోలోపల

నవ్విన కన్నీళ్ళ కలలు వేనవేలు
వెవ్వేరు ఒంటరితనం

కలపలేనివి
కలిసి ఉండలేనివి
సూదికీ తెలుసేమో

# ఎవరికైనా

ఒక ప్రదేశం నుంచి
ఒక దేహం నుంచి
ఒక పదం నుంచి
ప్రయాణించటం యెంత ఆసక్తికరం

ఒక నిశ్శబ్ద ఆహ్వానం నుంచి
వైదొలగటమూ సమీపించటమూ
నిర్దేహ దృష్టితో అంతమొందటమూ
ఆనంద విఫలమే

ఓ చిన్న రాత్రి చాలు
వేల జ్ఞాపకాలు ఒక్క వాక్యమౌటానికి

ఆకాశం ఆగిపోతే
రాత్రి పాదాలు ఇక ఎక్కడ

కలుసుకోలేని కలలు
ఇక ఎవరి భూమిలోనో

ఏ తోడూ ఉండని నాలుకకి
ఎవరు స్నేహితులు
ఎవరు హంతకులు
ఎవరు మాంత్రికులు

స్తబ్దశబ్దశ్మశాన
స్థలస్తనశోధనే ఎవరికైనా

# కలలో

నీటి బొగ్గులపై
ఎన్ని అనుభవాలైనా కాలాల్సిందే

ఏ దస్తూరీ లేని కళ్ళతో
చూడటమే ఒక భయం

కాయితాలు నిండని అక్షరాలు
అద్దంలోపల తిరగాలని

అతీత స్వప్నముఖాలన్నీ
నిశ్శబ్ద స్పర్శలే

వాక్యాంత హృదయమే
మరో చీకటి లేని నిద్ర

అచ్చుతప్పులుండాలి
అద్దం నీ అద్దంలోకి తొంగిచూస్తే

ప్రవేశించే వాక్యాలకై
నిష్క్రమించే పదాల ఎదురుచూపు

ఎండిన నది నీడ
అక్షరాల్నిండా ధూళి ధూళి

నా శరీరాన్ని
నా కలలో వెతుకుతున్నా

# మాయా సమయం

పదానికి పదమేది
ఇదని

ఇదేనని
అనుకున్న ఆనుకున్న పదమేది

తెరిచేది ఎక్కడుందో
తెలియని ముగింపుకై

నీరు తెరుచుకుంటుంది
మునిగేది ఎక్కడో

తీసుకోవాలి
తట్టలేని ప్రతి ఆలోచననీ

చేతుల్ని తెగ్గోసుకోవాలి
మనసులోనే

అనుభవమే
అనుభవిస్తోందా

మాయా సమయం
సమసిపోదే

రాత్రొక వాసన
మర్చిపోవాలి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Gali+Addam**

* * *